10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగ ఆనందాల మధ్య జరుపుకోవాలని సూచించారు.చీకటి పై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని అన్నారు. ప్రజల జీవితాల్లో ఆనంద కాంతులు నింపాలని, తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని దివ్య వెలుగులో ప్రతి కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# రాళ్లపాడు ప్రాజెక్టు కలుషిత నీటిపై త్వరగా చర్యలు చేపట్టాలి

**సీపీఎం డిమాండ్ -లేకుంటే ప్రజా సంఘాలతో ఆందోళన చేపడతాం**

**నవంబరు 14న జిల్లా, మండల కార్యాలయాల వద్ద ధర్నా**

**సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలుకు సీపీఎం డిమాండ్**

**గుడ్లూరు, లింగసముద్రం నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక**





**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 30**

సీపీఎం గుడ్లూరు మండల మహాసభ బుధవారం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన మండల కేంద్రమైన గుడ్లూరులోని మామిడి తోట దగ్గర ఉన్న చర్చిలో జరిగినది. మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు ధన్యాసి పిచ్చయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ మాట్లాడుతూ 105 గ్రామాలకు త్రాగునీరు అందించే రాళ్లపాడు ప్రాజెక్టు నీరు కలుషితం కావడం సరైనది కాదని ఆయన అన్నారు. వెంటనే రాళ్లపాడు ప్రాజెక్టు నీరు కలుషితం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే సీపీఎం పార్టీ అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్లకు రాయితీలు కట్టబెడుతూ, సామాన్య మధ్యతర ప్రజలకు భారాలు వేస్తుందని ఆయన మండిపడ్డారు. ఇటీవల కంపెనీకి 12,720 కోట్లు రుణమాఫీ చేయటం సరైనది కాదని ఆయన అన్నారు. బిజెపి ఒకే దేశం ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే జీఎస్టీ పేరుతోటి రాష్ట్రాలకు హక్కులు లేకుండా ప్రజలను దోచుకుంటుందని ఆయన యద్దేవచేశారు. ధరలు విపరీతంగా పెరిగాయి, ట్రూ ఆఫ్ చార్జీలు పెంపుదలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం 8,114కోట్లు భారం ప్రజలపై మోపిందన్నారు. ఇసుక మాఫియా, మద్యం మాఫియా కూడా పెద్ద ఎత్తున సాగుతోందని దుయ్యబట్టారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను గుర్తించి, నవంబర్ 14న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు మండల కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేపడుతున్నామని వీటిలో ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, హిందూ ఓట్ల కోసం బిజెపి పడరాని పాట్లు పడుతుందని, జైశ్రీరామ్ పేరుతో ముందుకు వస్తుందని, కానీ 2024 ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయిన సామెత లాగా బటాబొటిగా అధికారంలోకి రావడం మనం గమనించామని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడమే కాకుండా, నూతన ఇసుక పాలసీ, మద్యం పాలసీ తీసుకువచ్చి, వారి అనుచరులకు సంపద మొత్తాన్ని కట్టబెట్టడం సరైనపద్ధతి కాదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. చర్చలు అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం గుడ్లూరు, లింగసముద్రం ఏరియా కన్వినింగ్ కమిటీ ఎనిమిది మందితో ఎన్నికయింది. కన్వీనర్ గా జి.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా ఎం.జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి స్టాలిన్, వర్ధినేని సిద్దయ్య, ఇరువురి బ్రహ్మయ్య, పొందూరి కొండమ్మ, సుంకర విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. ఈ సంధర్భంగా వారు పలు తీర్మానాలు చేశారు. 1.రాళ్లపాడు ప్రాజెక్టు నీరు కలుషితం అయిన దానిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని,. ఆక్రమణకు గురైన గుడ్లూరు మెయిన్ బజార్ ను ఆక్రమణలు తొలగించి వెడల్పు చేయాలని, ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో వెంటనే ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, మండలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా, గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి ప్రజల ఆరోగ్యం మెరుగుపరచాలని, ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలని తీర్మానాలు చేశారు.ఈ మహాసభ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దామా కృష్ణయ్య, పాలకీర్తి నాగేశ్వరరావు, పూసల బాలయ్య, ఆర్.మాల్యాద్రి, పొట్లూరి రామచంద్రయ్య, ఎస్.కె. ఖాదర్బాషా, ఎం.వెంకటేశ్వర్లు, కొప్పోలు నారాయణ, ఎస్డి.సుభాని, జి.సైమాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా కాంతులు నిండాలి

**ఆనందంగా పండుగ జరుపుకోవాలి**

**నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు**

**నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

దీపావళి పండుగ కందుకూరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన నరకాసురుడిని శ్రీకృష్ణుడు సత్యభామతో సంహరించాడని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ప్రతియేటా పండుగ జరుపుకుంటున్నామన్నారు. దీపావళి రోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ ఏడాది వైసీపీ రాక్షస పాలనను అంతమొందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రజలకు నిజమైన దీపావళి పండుగ తెచ్చారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా దీపావళి కానుకగా కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని, పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. బాణా సంచా కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని రాజేష్ ఆకాంక్షించారు.

# ప్రభుత్వం జీవో విడుదల చేసినా, మారని రైతు భరోసా కేంద్రాల బోర్డులు??

**రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేస్తూ జీవో విడుదల చేసిన కూటమి ప్రభుత్వం**

**జీవో విడుదల చేసి మూడు నెలలు గడుస్తున్నా దర్శనమిస్తున్న పాత బోర్డులు**

**విస్మయం వ్యక్తం చేస్తూ వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు**

**అధికారుల నిర్లక్ష్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న టిడిపి జనసేన బిజెపి పార్టీల అభిమానులైన రైతులు, నేతలు**




**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 30.**

రాష్ట్ర నూతన ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరును మార్పు చేస్తూ జీవో విడుదల చేసినప్పటికీ పాత బోర్డులే దర్శనమిస్తూ ఉండటంతో టిడిపి జనసేన బిజెపి పార్టీల అభిమానులైన రైతులు ఆయా పార్టీల నేతలు విస్మయం, నిరసన వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది .అంతేకాక వాటికి పక్కా భవనాలు కూడా నిర్మించే చర్యలు చేపట్టింది. అంతేకాక గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ సంబంధించి అగ్రికల్చర్ అసిస్టెంట్లను నియమించింది .వారు రైతు భరోసా కేంద్రాలలో విధులు నిర్వహిస్తూ రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నారు. రైతులు కూడా రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. అయితే ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించింది .అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక పథకాల పేర్లను మార్పు చేసింది. ఆ మేరకు ఆయా శాఖల అధికారులు కూటమి ప్రభుత్వం మార్పు చేసిన పేర్లతో బోర్డులు ఏర్పాటు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మార్చిన పథకాలలో వ్యవసాయ శాఖ కు సంబంధించిన రైతు భరోసా కేంద్రం పేరును రైతు సేవా కేంద్రంగా మార్పు చేసింది. ఆ మేరకు గత మూడు నెలల క్రితం జీవో కూడా విడుదల చేసిందని రైతులు, అధికార పార్టీల నేతలు చెబుతున్నారు. రైతు సేవా కేంద్రాల పేరుతోనే రైతులకు సేవలు అవుతున్నాయని, అయితే గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల పేరు ఇప్పటికీ కొనసాగుతున్నాయని వారు చెబుతూ విస్మయం, నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేస్తూ జీవో విడుదల చేసినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం తో పాత పేర్లతో ఉన్న బోర్డులు కొనసాగుతూ ఉండటం వెనుక గల ఆంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల బోర్డులను రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేయకపోవడం పట్ల, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల అభిమానులైన రైతులు ఆయా పార్టీల నేతలు, పలు రకాలుగా వ్యాఖ్యానిస్తూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు బోర్డులపై ఏ పేరు ఉంటే మాకేంటి మాకు ప్రభుత్వ పరంగా అందవలసిన సేవలు అవుతున్నాయంటూ తృప్తి పడుతుండగా, మరికొందరు రైతులు కొత్త ప్రభుత్వం మార్పు చేసిన పథకాలకు పాత పేర్లనే కొనసాగించడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. దీనిపై కొందరు వ్యవసాయ శాఖ సహాయకులను ప్రశ్నించగా ,రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా కొత్త ప్రభుత్వం మార్పు చేసిందని , ఆ మేరకు తాము కొత్త పేరుతోనే రైతులకు సేవలు అందిస్తున్నామని ,అయితే కేంద్రాలపై ఉన్న బోర్డులను మార్పు చేయాలని అధికారులు తమను ఆదేశించకపోవడంతో పాత బోర్డులే కొనసాగుతున్నాయని చెబుతున్నారు.

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేద్దాం





ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30 జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి సింగిల్ విండో విధానం ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను పారిశ్రామికరంగంలో రాష్ట్రంలో ముందువరుసలో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సింగిల్ విండో పథకంలో జిల్లాలో 2023 నవంబర్ మాసం నుండి 2024 ఈ మాసం వరకు పరిశ్రమ ఏర్పాటుకు 2939 దరఖాస్తులు అందగా వాటిలో 2924 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందన్నారు.నిబంధనల మేరకు లేని ఒక దరఖాస్తును తిప్పివేయడం జరిగిందని, పెండింగ్లో 14దరఖాస్తులు ఉ ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో వున్న 14 ధరఖాస్తుల్లో ఏపీపీసీబీ ఈఈ వద్ద 10 దరఖాస్తులు, ఎపిఐఐసి వద్ద ఒక దరఖాస్తు, ఫ్యాక్టరీ శాఖకు సంబంధించి ఒకటి, గ్రౌండ్ వాటర్ కు సంబంధించి ఒకటి, లీగల్ మెట్రాలాజి వద్ద ఒకటి చొప్పున ఉన్నాయని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను గడువు లోపు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 399 దరఖాస్తులు రాగా 384 దరఖాస్తులు సిఫారస్సు చేస్తూ 6.95 కోట్ల రూపాయలు ప్రోత్సకాలు అందించేలా సిఫారస్సు చేస్తూ,15 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పీఎంఈజిపి లక్ష్యాల మేరకు మంజూరు, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పథకం కింద 379 దరఖాస్తులు రాగా 263 దరఖాస్తులు సంబంధిత బ్యాంకులకు పంపగా, 6.03 కోట్ల రూపాయల మార్జిన్ మని తో 181 ధరకాస్తులు బ్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, పెండింగ్ లో వున్న దరఖాస్తులను గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎల్.డి.ఎం ను ఆదేశించారు. పి.ఎం విశ్వకర్మ యోజన ప్రోగ్రాం కింద ఇప్పటివరకు జిల్లాలో 59,277 దరఖాస్తులు రాగా స్టేజ్ 1 లో 54,038 దరఖాస్తులు క్లియర్ చేయడం జరిగిందని, స్టేజ్ 2 లో 42,737 దరఖాస్తులు పెండింగ్ లో వున్నాయని, పెండింగ్ లో వున్న దరఖాస్తులను నిర్ణీత గడువులోపు క్లియర్ చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. దీపావళి పండుగ పురస్కరించుకొని బాణాసంచా తయారీ కేంద్రాల వద్ద, నిల్వ కేంద్రాల వద్ద, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ శ్రీనివాస రావు,డీఆర్డీఏ పీడీ వసుంధర, ఉప రవాణా కమీషనర్ శ్రీమతి సుశీల, కాలుష్య నియంత్రణమండలి ఈఈ రాఘవ రెడ్డి, ఎల్డిఎంరమేష్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్, ఎపి ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ ఎస్.ఈ వెంకటేశ్వర్లు,గ్రౌండ్ వాటర్ డిడి విద్యా సాగర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు -ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**



దీపావళి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అందరికి ఆ మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తున్నాను అని తెలియజేస్తూ లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేసిన కృష్ణప్రసాద్ ప్రజలందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని, పర్యావరణానికి హాని జరుగకుండా, ఇరుగుపొరుగు వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా బాణచాంచ కల్చుకోవాలని కృష్ణప్రసాద్ సూచించారు. పండుగ సందర్భంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామిలో భాగంగా దీపం పథకం ద్వారా పేద ప్రజలకు మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందించే పథకం అమలు చేస్తూ అందరి ఇళ్లలో వెలుగులు నింపారని కృష్ణప్రసాద్ అన్నారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

### ఎస్ఐఆర్.స్వామి శ్రీనివాస్

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**



దీపావళి పండగ సందర్భంగా బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని చందోలు ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు. చందోలు పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ఎక్కడా బాణసంచా పేలుళ్లు జరగకుండా ప్రశాంతంగా దీపావళి పండగ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. బాణ సంచా విక్రయాల సమయంలో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సామగ్రి భద్రపరిచిన గొడౌన్లు, దుకాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ఇసుక, ఫైర్ ఇంజిన్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని, ఒక్కో దుకాణానికి 5 నుంచి 10 అడుగుల దూరం పాటించాలని సూచించారు. పరిమితికి మించి మందుగుండ్ల సామగ్రి నిల్వ ఉంచకూడదన్నారు. అనుమతులు లేకపోయినా, నిబంధనలు పాటించకపోయినా చర్యలు తప్పబోవని ఎస్ఐ హెచ్చరించారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

### మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్






**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు బుధవారం నాడు మండలంలోని ఆముదాలపల్లి, తలమల్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను వివరించారు అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి ఆయా పంటల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు సూచించారు వ్యవసాయపరంగా ఎటువంటి ఇబ్బందులు గాని సమస్యలు గానీ ఉన్నట్లయితే వెంటనే వాటిని వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది దృష్టికి తీసుకుని రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని రైతులతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 30**

పారిశుధ్యం విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. మండలంలో ని అన్ని గ్రామ పంచాయతీలలో మరియు మజరా గ్రామాల్లో అంటూ వ్యాధులు వ్యాపించకుండా కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని తెలిపారు . అలాగే అన్ని గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించి మరియు ఫాగింగ్ చేయించాలని కార్యదర్శులకు అదేశించారు. శానిటేషన్ విషయంలో ఎవరైనా అశ్రద్ధ చేసినా ప్రజలకు వ్యాధులు ప్రబలిన ఆయా గ్రామాల కార్యదర్శులపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.



# జాతి ఐక్యతకు పునాదులు వేసిన గొప్ప నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పరిష్కరించుకుని బుధవారం స్థానిక బాపట్ల పట్టణంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ప్రదర్శన సాగింది. అనంతరం జాతి ఐక్యతపై విద్యార్థులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మనమంతా సోదర భావం ఐక్యతతో మెలగాలంటూ విద్యార్థులు చెయ్యి చెయ్యి పట్టుకుని మానవహారం నిర్వహించారు. ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. స్వాతంత్రం ఇచ్చినట్లు బ్రిటిష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వందలాదిమంది మృత్యువాత పడడంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు



బాటలు వేశారని తెలిపారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్






నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణించారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ పి.గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో





**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 30**

మురికిమళ్ల ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించిన పుల్లల చెరువు మండల అధికారి వసంత నాయక్. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తదనంతరం పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల విషయమై ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ప్రిన్స్ పాల్ కు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు ఆయన కోరారు.విద్యార్థుల శక్తి సామర్థ్యాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల విధులు సక్రమంగా నిర్వహిస్తున్నార లేదని రికార్డ్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులను ఆహారం అందించే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలించాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన బ్యాగ్ లు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యార్థినులను ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పాఠ్యపుస్తకాలను నుండీ కొన్ని ప్రశ్నలు అడి వారి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.విద్యార్దులకు చదువుచెప్పడంలో కానీ, భోజన మెనూలో కానీ పొరపాట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ప్రిన్స్ పాల్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేసు కుక్కల దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**

గిద్దలూరు మండలం ఉప్పలపాడు సమీపంలోని పొలాలలో రేస్ కుక్కలు రైతుపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మానం కిట్టయ్య తన పొలం వద్ద ఇటీవల వేసిన బోరుకు కాపలాగా వెళ్లాడు. అర్ధరాత్రి అటువైపు వచ్చిన రేసు కుక్కలు కిట్టయ్యపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన పొలం వద్దకు వెళ్లి కుక్కల దాడిలో గాయపడిన కిట్టయ్యను వెంటనే ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

# జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

### చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30:**

సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్ద వాళ్ళు/తల్లితండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. బాణాసంచా కాల్చేటపుడు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటిలోపల బాణాసంచా కల్చరాదన్నారు. టపాకాయలను చేతిలో పెట్టుకొని కాల్చకూడదని, కొవ్వొత్తి, అగరబత్తి లాంటివాటిని టపాకాయలు కాల్చుటకు వినియోగించాలన్నారు. కాలని టపాకాయలను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయకూడదని అది ప్రమాదకరమని హెచ్చరించారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కూడిన డబ్బాలలో బాణసంచా కాల్చడం చాలా ప్రమాదకరమన్నారు. గడ్డివాములు, గుడెసల వద్ద టపాకాయలు కాల్చరాదన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ముందు జాగ్రత్తగా ఎల్లప్పుడు నీటితో నిండిన బకెట్ ను దగ్గర ఉంచుకొనవలెనని సూచించారు. రోడ్డు వెంబడి వెళ్ళే వాహనాలకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా టపాసులు కాల్చుకోవాలన్నారు. వైద్య శాలల వద్ద బాణాసంచా కాల్చరాదన్నారు.



ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే డైల్ 100, 101, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

## ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -తహశీల్దార్ శ్రీనివాస్




**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 30**

ప్రభుత్వం దీపావళి పండుగ నుంచి ప్రవేశ పెడుతున్న ఉచిత వంట గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ కోరారు. స్థానిక త్రిపుర ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో బుధవారం వినియోగదారులకు ఉచిత గ్యాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దీపం -2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు అందజేస్తారని ఆయన తెలిపారు. దీపావళి నుంచి మార్చి వరకు తొలి సిలెండరును పొందవచ్చని ఈనేపథ్యంలో వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పాత విధానంలో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని డెలివరీ అయ్యాక 48 గంటల్లోపు సిలిండర్ కి చెల్లించిన నగదు బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల నగదు జమ కాని యెడల సచివాలయం వద్దకు వెళ్ళి సరి చేయించుకోవాలని లేదా టోల్ఫ్రీ 1967 కి కాల్ చేయాలని సూచించారు. సదస్సులో ఆర్ ఐ ముకుంద హరి, త్రిపుర ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యజమాని ఎంబీ గురవారెడ్డి, మేనేజర్ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రంమాన్ని వేగవంతం చేయాలి!!

### సభ్యత్వ నమోదు లో జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దలూరు పర్యటన



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**

భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బాగంగా మంగళవారం నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యతించారు గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె తిరు పాల్ రెడ్డి తో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కమిటీ సభ్యుల అందరి చేత తప్పకుండా ప్రతి ఒక్కరూ 50 సభ్యత్వాలు పూర్తి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలోజిల్లాఅధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా ఒ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల,జిల్లా ,ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ ఇంటూరి భారతి

**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 30**

దీపావళి పండుగ ను పురస్కరించుకొని జెడ్పీటీసీ ఇంటూరి భారతి , హరిబాబు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యమున్నదని అన్నారు. జీవానికి సంకేతమైన అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజల ఇంటిల్లిపాది తగు జాగ్రత్తలు తీసుకుని పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రజల పై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు.



# ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా దీపావళి వేడుకలు







**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బాణ సంచా కాల్చి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. శ్రీకృష్ణుని, సత్యభామ, నరకాసురుడు వేషధారణతో బాల,బాలికలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఏ యుగంలోనైన చెడు మీద మంచి విజయం సాధిస్తుందని, అందుకు నరకాసురుని మీద శ్రీకృష్ణుని విజయమే ఉదాహరణ అని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ ఈ దీపావళి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతి స్కూల్‌లో దీపావళి వేడుకలు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లో ముందస్తుగా దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో టపాసులు కాలుస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల వేషధారణ, నరకాసుర వధ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ నరకాసురుడు అనే రాక్షసుడుని సంహరించిన మరుసటి రోజు అతని పీడ వదిలిన ఆనందంలో చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు అని తెలిపారు.చివరగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బూచేపల్లి



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ప్రజలకు వైసీపీ పార్టీ శ్రేణులకు,నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి అంటేనే చీకటిపై వెలుగు..చెడుపై మంచి.. అజ్ఞానంపై జ్ఞానం.దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండుగని ఆయన అన్నారు.దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు,సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని కోరుకుంటున్నా' నని ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు -కోటపాటి జనార్దన్ రావు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని కోటపాటి ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని జనార్దన్ రావు పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీపాలు వెలిగించేటప్పుడు మట్టితో తయారు చేసిన దీపాంతులు వాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నెరవేర్చిన మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఆ జగన్మాత కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, దీపావళి జ్ఞాన జ్యోతులతో రాష్ట్రం మరింత ప్రకాశవంతం కావాలని ఆ పరంజ్యోతిని ప్రార్థిస్తున్నట్లు కోటపాటి జనార్దన్ రావు చెప్పారు.

## ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలి -ఎంపీ వేమిరెడ్డి

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 30:**

చీకట్లను పారదోలుతూ వెలుగులు నింపే పండుగ.. దీపావళి అని, ప్రతి ఇంట చిరుదివ్వెల కాంతులు వెలుగులీనాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతికూల శక్తులు తొలగిపోయి నూతన వెలుగులు అందరి జీవితాల్లో రావాలని ఆయన ఆకాంక్షించారు. చెడుపై మంచి విజయం, అజ్ఞాన చీకటి నుండి విముక్తిని సూచిస్తుందని పేర్కొన్నారు. దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, సౌభాగ్యం, సమృద్ధి, స్నేహం వెల్లివిరియాలని... ప్రజలందరిపై ఆ మహాలక్ష్మి అమ్మవారి కటాక్షం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న పేదల పక్షపాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అమ్మవారి ఆశీసులు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు బాణాసంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆనందమయ దీపావళిని జరుపుకోవాలని సూచించారు.



## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

కందుకూరు నియోజకవర్గం ప్రజలు దీపావళి పండుగను ఆనందోత్సవాలతో జాగ్రత్తగా జరుపుకోవాలని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిమ్మ చీకట్లను తొలగించి వెలుగులు నింపిన రోజుగా, చెడుపై మంచి గెలిచిన రోజుగా దీపావళి పండుగను భారతీయులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకుంటారని వెల్లడించారు. చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మహీధర్ రెడ్డి ప్రత్యేకంగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిద్ధార్థలో దీపావళి వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

కందుకూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాల లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులు చక్కగా ముగ్గులు వేసి పాఠశాల ప్రాంగణంలో అలంకరించారు.తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ గొర్రెపాటి రామారావు దీపావళి ప్రాధాన్యత గురించి దీపావళి ఎందుకు జరుపుకుంటారు దాని గురించి చక్కగా వివరించారు. దీపావళి రోజున విద్యార్థులందరూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు ఉపాధ్యాయులు ,విద్యారినీ, విద్యార్థులు పాల్గొన్నారు.అందరూ ఆనందంగా టపాకాయలు కాల్చి ఉత్సాహం గా ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు -దామచర్ల సత్య



**కొండపి పెన్ పవర్, అక్టోబర్ 30**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపి నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అన్నారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా ఎన్నికల ముందు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యమన్నారు. అర్హులైన ఆడబిడ్డలు ఇప్పటికే 'దీపం 2.0' పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది సంతోషం కలిగించే విషయం. ఈ ఆనంద దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు సత్య తెలిపారు.

## ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు -ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ సమన్వయకర్తల చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ లక్ష్మీ దేవి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో, సుఖసంపదలతో ఉండాలని ఆయన అన్నారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ దీపావళి పండుగ చేసుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కళ్ళు జాగ్రత్తలు పాటిస్తూ దీపాల పండుగను ఆనందాల మధ్య కుటుంబ సభ్యులకు జరుపుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ సూచించారు. దీపావళి పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందజేయడం మహిళల జీవితాల్లో ఈ దీపావళి పండుగ కొత్త కాంతులను నింపుతుంది అని అన్నారు.



## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

ఈ దీపావళికి నియోజకవర్గ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నిండి, నియోజకవర్గం లోని ప్రతి ఇంట దీపకాంతులతో సుఖసంతోషాలు వెల్లివిరవాలని మాజీ ఎమ్మెల్యే, వైకాపా కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ కోరారు. చీకటిని తరిమి కొట్టి వెలుగులు నింపే ఈ దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండగను జరుపుకోవాలని కోరుకుంటూ కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.


# ఏబీఏపీ నేతృత్వంలో శాశ్వత అన్నదాన భవనం

## ఏబీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు గురుస్వామి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 30**

శబరిమలలో నీలక్కల్ శివ టెంపుల్ 5 కిమి సమీపంలో ఏబిఏపీ నేతృత్వంలో రెండు అంతస్తుల శాశ్వత అన్నదాన భవనం నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు గురుస్వామి తెలిపారు. బుధవారం కనిగిరి కొండ మీద వెలసీ ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థానంలో మండల మకరదీక్షల ప్రారంభం సందర్భంగా అన్నదాన కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో ప్రారంభం చేయుట జరిగింది. కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితునిగా అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ, కేరళ విభాగం, ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులు గురుస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా శంకరాచార్య గురుస్వామి మాట్లాడుతూ ఎరుమేలి (శ్రీధర్మశాస్త్ర క్షేత్రం) నుండి పంబకు వెళ్ళే దారిలో చాలకాయం, నీలక్కల్ (శివా టెంపుల్)కు 5 కి. మి దూరంలో "నారాయణ తోడు "అనే ప్రాంతం వద్ద ఏబీఏపీ జాతీయ కమిటీ వారి ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల వ్యయంతో, రెండు అంతస్తుల భవన నిర్మాణం, అయ్యప్ప స్వామి విల్లు చేత బట్టిన 18 అడుగుల స్వర్ణ కాంతులతో కాంస్య విగ్రహం నిర్మాణం దక్షిణ రాష్ట్రాల అయ్యప్ప భక్తుల ఆర్థిక సహాయంతో ఈనిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈఅన్నదాన కేంద్రంలో కనీసం 10 నుండి 15 రోజులు వలేం టీర్లు గా సేవలు అందించ వారికి అయ్యప్ప స్వామి దీక్షా పరులకు ఉచితంగా వసతి, బోజన సౌకర్యం , ప్రయాణ ఛార్జీలు కూడా సంస్థ ద్వారా అందచేయ గలమని వివరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థాన గురుస్వామి మాలకొండయ్య గురుస్వామి, దేవతన అర్చకులు మల్లికార్జునచారి, యాల్ల శ్రీను, అచ్చాల శ్రీనివాస రావు, కారంశెట్టి సత్యం, అజయ కుమార్ స్వామి, కందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## సభ్యత్వాలు వేగవంత చేయండి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేపూరి భూపతి రావు పిలుపునిచ్చారు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**

కర్లపాలెం మండలంలోని పాత నందయపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వాలు కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపురి భూపతి రావు అధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల వెంకట శివ నాగి రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి,భూత్ ఇంఛార్జి రావి శివ రెడ్డి, నాయకులు అక్కల శ్రీనివాస రెడ్డి, పులిచర్ల నరేంద్ర రెడ్డి,రావి గోవిందా రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు త్వరితగతిన చేయించుకోవాలి అన్ని కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు పిలుపునిచ్చారు.

## అవార్డు గ్రహీత కమీషనర్‌ను అభినందించిన ఆర్టీసీ డియం



**కావలి, పెన్ పవర్ అక్టోబర్30**

ప్రధాన మంత్రి స్వనిధి లోన్స్ ఇప్పించడంలో బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ ద్వారా పొందిన కావలి మునిసిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్ ను ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినందించారు. బుధవారం కావలి పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ కు పూలబోకె అందించి, అభినందనలు తెలిపిన డియం రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, శ్రావణ్ కుమార్ కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్నీ శాఖల అధికారులకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అయన ధన్యవాదములు తెలిపారు.

## ప్రతి కుటుంబం ఆనంద ఉత్సవాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి

**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 30**



తెలుగువారి వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో లక్ష కాంతులతో వారి కుటుంబాలలో వెలుగు నింపాలని ప్రతి ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని, అలాగే కావలి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, కావలి మాజీ శాసనసభ్యులు రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే చీకటి మీద వెలుగు చెడు మీద మంచి దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని రామిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా బాణసంచా కాల్చే సమయంలో తగు తగు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల గురికాకుండా ఉండాలని మాజీ శాసనసభ్యులు విజ్ఞప్తి చేశారు.

## బెల్ట్... తీస్తా!

### జిల్లా ఎక్సైజ్ అధికారి ఖాజా మొహిద్దిన్



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

జిల్లాలోని మద్యం షాపుల యజమానులు ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించి అనధికారికంగా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ ఖాజా మొహిద్దిన్ హెచ్చరించారు బుధవారం నాడు ఆయన పొదిలిలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని మద్యం షాపుల యజమానులతో సమావేశం జరిపారు ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్సైజ్ విధానం అమలు తీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యం షాపుల యజమానులు ఎటువంటి చర్యలకు పాల్పడిన, ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా మద్య విక్రయాలు జరిపిన, బెల్ట్ షాపులు నిర్వహించిన అటువంటి మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ జిల్లా అధికారి ఖాజా మొహిద్దీన్ హెచ్చరించారు అలాగే సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మద్యం షాపుల నిర్వహణ పట్ల నిఘా వేసి ఉంచాలని ఆయన సూచించారు సమావేశంలో పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణకుమారి, ఎస్ ఐ సైమన్, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన టిడిపి క్లస్టర్ ఇన్చార్జి ముప్పూరి రాము



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 30**

గిద్దలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బెస్తవారిపేట పట్టణంలోని బీసీ కాలనీ శ్రీ చౌడేశ్వరి దేవి బజారులో డ్రైనేజీ కాలువలను నిర్మించేందుకు బుధవారం బేస్తవారిపేట పట్టణ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా చౌడేశ్వరి దేవి ఆలయ వీధిలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షపు నీరు మరియు మురుగునీరు ప్రవహించే వీలు లేక ఆ నీరు అంతయు రోడ్లపై నిల్వ ఉండి ఆ ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి ఆ ప్రాంత వాసులు తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే అక్టోబర్ 20వ తేదీన బేస్తవారిపేటలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో దాదాపు 15 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆ నిధులతో నేడు మురుగు కాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు క్లస్టర్ ఇంచార్జి ముప్పూరి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు, ఏఈ నాయక్, పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, బుద్ధుల ప్రేమనంద్, బీసు అరుణ్ కుమార్, పానుగంటి నరసింహ రావు, అనుముల శ్రీనివాసులు, కొరుముట్ల శీను, ఏస్ అనిత, దూదేకుల నాగూర్, ఎస్.కె ఖాదర్, అబ్దుల్ అజీద్, 7వ వార్డ్ మెంబర్ దూదేకుల శివ మరియు పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

## రైతులు సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోండి

## బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ



**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 30**

బేస్తవారిపేట మండలంలోని అక్కపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జక్కం మెరిసి మాట్లాడుతూ కంది లోపూత మరియు పిందె దశలో ఉన్నందున రైతులు కందికి వేప నూనె పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఈ సంవత్సరం రబీ నుంచి రైతులే మీసేవ లేదా బ్యాంకు లేదా సిఎస్సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేశారు. ఇందుకుగాను డిసెంబర్ 15 చివరి తేదీ అని తెలిపారు. శనగ, మిరప,వరి,మినుము,మొక్కజొన్న ,జొన్న మొదలగు పంటలకు ఇన్సూరెన్స్ వర్తిస్తాయన్నారు. అలాగే జిల్లాలో అధిక సంఖ్యలో రైతులు పొగాకు సాగు చేయడం వల్ల దానికి ధర తగ్గే అవకాశం ఉందని కావున మండలంలోని రైతులు పొగాకు కు ప్రత్యామ్నాయ పంటలైన కంది, మినుము వంటి పంటలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే మొక్కజొన్నను విత్తన ఉత్పత్తి కింద సాగు చేసే రైతులు సదరు కంపెనీ ద్వారా కచ్చితంగా కంపెనీల నుండి అగ్రిమెంటు చేయించుకోవాలని తెలియజేశారు.ఉద్యానవన శాఖ అధికారిని శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు అందిస్తుందని తెలిపారు. డ్రిప్పు మరియు సింక్లర్లు అవసరమైన రైతులు స్థానిక సంప్రదించి తన ఖర్చు చేసుకోవాలన్నారు.అలాగే రైతులు పంటల సాగుకు మల్చింగ్ వేసుకుంటే ఒక హెక్టార్ కు 16 వేల రూపాయల సబ్సిడీ వస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కంది పంట పూత దశలో ఉంది

### ఈ దశలో మారుక

### మచ్చల పురుగు వచ్చే అవకాశం మెండు

### నివారణ చర్యలు చేపట్టాలి

### మండల వ్యవసాయాధికారి

### విజయ భాస్కర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**

గిద్దలూరు మండలం లో సంజీవరావు పేట, ఓబుళాపురం గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట కల్లె నుండి పూత దశలో ఉన్నదని. ఈ దశలో మారుక మచ్చల పురుగు వచ్చే



అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు . నివారణచర్యల్లో భాగంగా మొదట వేప నూనె 500 మి.లీ ఎకరాకు క్లోరిపైరిపాస్ 400 మి. లీ తో కలిపి పిచికారి చేసిన యెడల వాటి యొక్క గుడ్డు దశలో ఉన్న పురుగు సులభంగా అరికట్ట వచ్చున్నారు. తరువాత దశలలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 5% శాతం ఎస్ జి 80 గ్రా. ఎకరాకు, ఆ తర్వాత దశలో పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కొరాజెన్ 60 మి. లి లేదా ఫేమ్ 30-40 మి.లి పిచికారీ చేసిన యడల మారుక మచ్చల పురుగు ను సమర్ధవంతంగా అరికట్ట వచ్చని తెలిపారు. గ్రామ సభ అనంతరం కంది,పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు .ఆ పంటలలో వచ్చు చీడ పీడలు , వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు రవి, శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఆర్టీసి డిపో నుంచి కార్తీక మాసంలో పంచారామాల ప్రత్యేక బస్సులు

### ఆర్టీసి డిపో మేనేజర్ బి. చంద్ర శేఖర్



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 30**

పవిత్ర కార్తీకమాసంలో ఒకే రోజులో పంచారామాల దర్శనం ఉంటుందని నవంబర్ 04,11,18,25 రోజుల్లో రాత్ర పది గంటలకి ఈ బస్సులు బయలుదేరుతాయని మరలా సోమవారం రాత్రికి గిద్దలూరు చేరుకుంటాయని గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు .ఈ పంచారామ క్షేత్రాల్లో ఒకటి అమరారామం, రెండోది సోమరామం ,మూడోది క్షీరారామం ,నాలుగోది ద్రాక్షారామం ఐదోది కుమారారమం, చార్జీల ప్రకారంగా ఎక్స్ప్రెస్ బస్సులకు 1700 , అల్ట్రా డీలక్స్ కి 2100, సూపర్ లగ్జరీ 2200 రూపాయలు చార్జీలుగా నిర్ణయించబడ్డాయన్నారు. ఈ కార్తీకమాసంలో పౌర్ణమి ముందు రోజున మనకు అరుణాచల యాత్ర కూడా ఏర్పాటు చేస్తున్నాం దీనికి కూడా ఆన్లైన్ బుకింగ్ కూడా ఉంటుంది కాబట్టి భక్తులందరూ కూడా ఈ విషయాన్ని గమనించి ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు, ప్రధానంగా భక్తులు 30 మంది కన్నా ఎక్కువ ఉన్నచో ఓంకారం , శ్రీశైలం మహానంది, యాగంటి అహోబిలం, భైరవకొండ బ్రహ్మంగారిమఠం వంటి పుణ్యక్షేత్రాలలో డిమాండ్ ప్రకారం కూడా ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు.

## శభాష్... అనిల్!

### పొదిలి పురాతన రథానికి భద్రతా ఏర్పాట్లు

### అనిల్ కృషిని మెచ్చుకుంటున్న ప్రజలు



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో ముందుంటూ తనదైన శైలిలో స్పందిస్తున్న వరికుంట్ల అనిల్ పొదిలిలోని పురాతనమైన ప్రధానికి భద్రత చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు అనిల్ పనితీరును మెచ్చుకుంటున్నారు పొదిలి పట్టణంలోని అతి పురాతనమైన నిర్మ మహేశ్వర స్వామి ఆలయానికి వెంకటగిరి రాజుల కాలం నాటి రథం ఉంది అయితే కొంతకాలం క్రితం ఆ పురాతనమైన రథం స్థానంలో మరొక రథాన్ని తయారు చేయించి స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు అయితే ఎంతో పురాతనమైన శివాలయ రథాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో అతి పురాతనమైన వెంకటగిరి రాజుల కాలంనాటి రథం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ నిస్సహాయంగా నిలిచి ఉంది అంతేగాక అటువంటి పురాతనమైన రథం అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారడం ఎంతోమందికి బాధ కలిగిస్తుంది ఈ విషయాన్ని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దాతృత్వానికి మారుపేరుగా నిలిచిన వరి కుంట్ల అనిల్ పురాతన రథానికి తన సొంత నిధులు వెచ్చించి భద్రతా చర్యలు చేపట్టారు శివాలయం ముందు అనాధగా నిలిచి ఉన్న అతి పురాతనమైన రథానికి ఎండా వానల నుండి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు పురాతన రథం పట్ల వరి కుంట్ల అనిల్ తీసుకుంటున్న చర్యలను చూసిన ప్రజలు తమ అభినందనలను తెలియజేస్తున్నారు.

# విద్యార్థుల విజయానికి శారీరక మరియు మానసిక దృఢత్వం అవసరం

## డాక్టర్ పి.సి.సాయిబాబు, కార్యదర్శి, ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల







**పెన్ పవర స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దీక్షారంభం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు సూర్యలంక సముద్ర తీర ప్రాంతంలో సేవా కార్యక్రమాన్ని మరియు కళాశాలలో అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఉదయం విద్యార్థులు సూర్యలంక సముద్ర తీర ప్రాంతం చేరుకుని ప్లాస్టిక్ పదార్థాలను మరియు చెత్తను సేకరించారు. మధ్యాహ్నం నుండి డాక్టర్ పి.సి.సాయిబాబు, కార్యదర్శి, ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల మరియు రిటైర్డ్ ప్రొఫెసర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, బాపట్ల చే అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సాయిబాబు బాపట్ల వ్యవసాయ కళాశాల బ్రిటీష్ పరిపాలనలో మన దక్షిణ భారత దేశం లోనే రెండవ కళాశాల అని వ్యవసాయ కళాశాల చరిత్ర మరియు గొప్పతనాన్ని తెలియచేసారు. అదే విధంగా బాపట్ల ఆంధ్ర రాష్ట్రములో చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం అని బాపట్ల ద్వారానే ఆంధ్రుల చరిత్ర మొదలైంది అని, తెలుగు స్క్రిప్ట్ బాపట్లలో ఉద్భవించింది అని బాపట్ల చరిత్ర తెలియచేసారు. విద్యార్థులు జీవితంలో రాణించాలి అంటే శారీరక మరియు మానసిక దృఢత్వం అవసరం అన్నారు. ఆవిష్కరణలకు నాంది పుస్తక పఠనం అని తెలియచేసారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ. ఏ. ఎం. డాక్టర్ యన్. వినోద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన గంగసాని హుస్సేన్ రెడ్డి



**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30:**

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని గంగసాని హుస్సేన్ రెడ్డి తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని గంగసాని హుస్సేన్ రెడ్డి ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## అక్రమ గ్రానైట్ లారీలు సిజ్

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

ప్రకాశం జిల్లాలో అక్రమంగా గ్రానైట్ స్లాబులను తరలిస్తున్న లారీలను సీజ్ చేసినట్లు మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఏపీ 2టీబీ 9950, ఏపీ 27టి యు 7028, ఈ రెండు లారీలలో ముడీ గ్రానైట్ రాయిని తరలిస్తుండగా వాహనాలను సీజ్ చేశారు 1,71,941 లక్షల రూపాయలను అపరాధ రసముగా విధించారు. అక్రమంగా గ్రానైట్ బ్లాక్ స్లాబ్ లను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి తెలిపారు.

## బెల్ట్ షాపు పై దాడి..

*11 బాటీలు స్వాధీనం*



**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 30**

మండల కేంద్రంలోని బుధవారం ఉదయం మెయిన్ రోడ్డు పక్కన కూల్ డ్రింక్ షాప్ లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారంతో ఎస్సై వి మహేష్ తన సిబ్బందితో షాపును తనిఖీ చేయగా ఆమె షాపులో. 11.180 ఎం ఎల్ మద్యం.బాటిల్లను ఉండడం వలన ఎస్సై.ఆమెను అదుపులోకి తీసుకొని ఆమె దగ్గర ఉన్న. 11.180 ఎం ల్ మద్యం బాటిళ్లను స్వాధీన పరుచుకొని.కేసు నమోదు చేసి.తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.ఎస్సై వి మహేష్ మాట్లాడుతూ పట్టణం మరియు గ్రామాలలో బెల్ట్ షాపు నిర్వహించడం నేరమని ఇటువంటి నేరానికి ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.


## ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి వెంకటేష్

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30**

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని ఆకుపాటి వెంకటేష్ తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని ఆకుపాటి వెంకటేష్ ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# నిఘా నేత్రాలు ఏర్పాటు చేసిన ఎస్సై జి. కోటయ్య





**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 30**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పిసిపల్లి గ్రామంలో మరియు పెద ఇర్లపాడు గ్రామ కూడలిలో 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై జి. కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ చట్టం-2013 మేరకు ప్రతిరోజు 100 మంది కంటే ఎక్కువగా జన సంచారం ఉండే వ్యాపార సముదాయాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారస్తులకు సూచించారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, హోటల్స్, టీ స్టాల్స్ , దేవాలయాల వద్ద, పెట్రోల్ బంకులు, నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపుల వద్ద కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు . 30 రోజులకు తగ్గకుండా స్టోరేజ్ కెపాసిటీ ఉండేలా ప్రతి ఒక్కరూ ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్, మెయిన్ రోడ్డు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు . ఇలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ఏదైనా అసాంఘిక శక్తుల వలన ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాదాలు కారణమైన వ్యక్తులను త్వరితగతిన పట్టుకొని చట్ట ప్రకారం శిక్షించడానికి అవకాశం ఉంటుందన్నారు . నేరస్తులను సులువుగా పట్టుకోవడానికి వీలుగా ఉంటుందని చెప్పారు. మారిన కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే వ్యాపారస్తులకు మరియు ప్రజలకు కూడా మేలు జరుగుతుందని తెలిపారు.

# మాజీ దళిత వైసీపీ ఎమ్మెల్యేలు అగ్రకుల పార్టీ తొత్తులు

*- దళితుల సమస్యలపై ఏ నాడు నోరు మెదపని నేతలు*

*-అన్నా- చెల్లెళ్ల ఆస్తుల పంపిణీ వ్యవహారంలో అత్యుత్సాహం ఎందుకు*

*- ఊర్లో పెళ్లికి ఎదో హడావుడిలా ఉంది ఈ నేతల తీరు*

*- దళితులను సెక్యూరిటీలా వాడిన సిగ్గుమాలిన నేతలు కొమ్ము సుజన్ మాదిగ*

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

ఒంగోలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళిత మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు,మాజీ చైర్మన్ లు, ఏ ఒక్కరు కూడా రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు,వివక్ష లపై ఏనాడు నోరు మెదపకుండా దళితులను కేవలం సెక్యూరిటీలా వాడుకొని వదిలేసిన సిగ్గుమాలిన వైసీపీ నేతలు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అతని చెల్లెలు షర్మిలారెడ్డిల ఆస్తులు వ్యవహారంలో అత్యుత్సాహం చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ బుధవారం మీడియా సమావేశం ద్వారా తెలియజేశారు.ప్రకాశం జిల్లాలో దళిత మాజీ మంత్రులు, మాజీశాసన సభ్యులు అని గొప్పగా చెప్పుకున్న పలువురు నేతలు ఏనాడు కూడా ఆ వర్గ ప్రజల బాగోగుల గురించి పట్టించుకోకుండా ఆయా రాజకీయ పార్టీ అధినేతల ప్రాపకం కోసమే పని చేశారని సుజన్ మాదిగ ఎద్దేవ చేశారు. ఏనాడు దళిత బిడ్డల కష్టాలు వారు అనుభవిస్తున్న బాధలను,వారిపై చూపిస్తున్న వివక్షను, పట్టించుకోని నేతలు నేడు రాష్ట్రంలో గత వారం రోజులుగా జగన్మోహన్ రెడ్డి ,ఆయన చెల్లెలు షర్మిలారెడ్డిల ఆస్తుల గొడవ పై మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అయిన, ఆదిమూలపు సురేష్,మేరుగ నాగార్జున,టీజేఆర్ సుధాకర్ బాబు,జూపూడి ప్రభాకర్ తదితర నేతలు అత్యుత్సాహం ప్రదర్శించి వారి ఇరువురు ఆస్తుల పంపకంలో వీరే దగ్గరుండి పంచిన విధంగా ఆ పంపిణీలను ఉల్లంఘించారన్నట్లుగా వీరు ప్రెస్ మీట్ లు ఇస్తున్న తీరు చూస్తుంటే సిగ్గుచేటుగా ఉందని ఆయన వారి చర్యలను దుయ్యబట్టారు.రాష్ట్రంలో దళితులు జీవనస్థితిగతులపై వారు అధికారంలో ఉన్నప్పుడు గానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గాని పాలక ప్రభుత్వానికి ఏనాడు కూడా సూచనలు కూడా చేయకుండా ఊర్లో పెళ్లికి ఎదో హడావుడిలా వీళ్ళు చేస్తున్న ప్రెస్ మీట్ లు చూస్తుంటే దళిత జాతి ప్రజలందరూ వారి చర్యలను ఈసడించుకుంటున్నారని ఆయన తెలియజేశారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి 120 రోజులు దాటుతున్నప్పటికీ రాష్ట్రంలో



దళితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన, వారి దామాషా ప్రకారం పాలక ప్రభుత్వాలు నిధులు, విధులు అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్న పాపాన పోలేదని,ఆయా రాజకీయ పార్టీ ముఖ్య నేతల ప్రాపకం కోసం పోటీపడి అవసరంలేని అంశానికి తగుదనమ్మ అని వీరు ప్రెస్ మీట్ లు చేయటం సిగ్గుచేటు అన్నారు.అన్నా చెల్లెల ఆస్తుల గొడవ పై వారి తల్లి విజయమ్మ ఖరాకండిగా బహిరంగ లేఖ ద్వారా నిజం తెలియజేయటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దళిత మాజీ మంత్రులు,మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్సీలు ,మాజీ చైర్మన్లు, అని చెప్పుకుంటున్న వీరందరూ అంబేద్కర్ రాజ్యాంగ రిజర్వేషన్ల ద్వారా వారు పదవులు పొంది వారి సొంత సామాజిక వర్గాల వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన వాటిపై ఏనాడూ కూడా నోరు మెదపకుండా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెనకేసుకొని, దళితులకు రావలసిన హక్కుల గురించి మాట్లాడకపోవడం చూస్తుంటే వీరు ఆ పార్టీలకు పాలేర్లు గానే పనిచేస్తున్నారని, నాయకులుగా మాత్రం కాదని సుజన్ మాదిగ తెలియజేశారు సభ్య సమాజం తలదించుకునేలా వీళ్ళ ప్రవర్తన చూస్తుంటే ఏహ్య భావం కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఊర్లో పెళ్ళికికాకుల హడావుడిలా చేసే కుహానా విమర్శలు మాని దళితులకు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల మేలులపై పోరాడి ఆయా ప్రజలకు అందేలా చేస్తే మంచిదని హితవు పలికారు.

# ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పందిటి హరీష్

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30:**

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని ఫోర్ మెన్ కమిటీ మెంబర్ పందిటి హరీష్ తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని కమిటీ మెంబర్ కమిటీ సభ్యుడు పందిటి హరీష్ ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న న్యాయవాది అభిసాగర్



**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పిలుపుని అందుకున్న కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న సభ్యత నమోదు కార్యక్రమం రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండాలని దృఢ సంకల్పంతో కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని, న్యాయవాది అభి సాగర్ సభ్యత్వాన్ని అందుకున్నారు.

## దీపావళి పండుగ శుభాకాంక్షలు

**ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు**



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

ఈ దీపావళి పండుగ నుండి ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాలని, టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు వహించాలని, దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## సుధాకర్‌ను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నేతలు



**లింగసముద్రం పెన్ పవర్, అక్టోబర్ 30**

లింగసముద్రం మండల ఆంధ్రజ్యోతి విలేకరి అయినటువంటి జడ సుధాకర్ తల్లి జడ కాంతమ్మ మరణించిన సంగతి తెలిసిందే. ఆంధ్రజ్యోతి విలేఖరి సుధాకర్ స్వగ్రామం జంపాలవారిపాలెం వారి ఇంటి దగ్గరికి వెళ్లి సుధాకర్ ని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరశింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గౌడ్ పేరు కాంతారావు మాదిగ లో సుధాకర్ ను పరామర్శించి ఆ కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.

## నిమ్జ్, ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సహకరించాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 30**

కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వినతి పత్రం అందజేశారు. బుధవారం ఒంగోలులో జరిగిన ఎన్డిఏ సమన్వయ సమావేశంలో రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిశారు. కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేస్తే వలసలు నివారించడానికి దోహదపడుతుందని అందుకోసం కృషి చేయాలని మంత్రిని కోరారు.

## ఎస్సైను కలిసిన సినీ నటుడు

**వేటపాలెం ,పెన్ పవర్ ,అక్టోబర్ 30**




వేటపాలెంలోని పోలీస్ స్టేషన్ నందు బుధవారం ఎస్సై వెంకటేశ్వర్లు ను ప్రముఖ సినీ విలక్షణ,హాస్యనటుడు అజయ్ గౌష్ కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం నటిస్తున్న చిత్రాల గురించి ఎస్సై అజయ్ గౌష్ ను అడిగి తెలుసుకున్నారు.మన ప్రాంతపు వ్యక్తి సినీ రంగంలో రాణించి మంచిగుర్తింపు తీసుకురావటం సంతోషంగా ఉందని ఎస్సై వెంకటేశ్వర్లు కొనియాడారు. అనంతరంవారు ఇరువురు సినీ కబుర్లు గురించి కొద్దిగా సేపుముచ్చటించారు.

## రసాభాసంగా మున్సిపాలిటీ సమావేశం

### అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్‌ల మధ్య మాటల తూటాలు పేలాయి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**

గిద్దలూరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభంకాగానే సభ్యులమధ్య వాగ్వివాదానికి దారి తీసింది. నగరపంచాయతీలో గత ప్రభుత్వం హయాంలో కొందరు పార్ట్ టైమ్ ఉద్యోగుల ను తొలగించి వారి స్థానంలో అప్పటి అధికార పార్టీ వ్యక్తుల ను నియమించుకున్నారు .వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్ లు ఉన్నారు .అయితే 2024 ఎన్నికల అనంతరం వచ్చిన తెలుగుదేశం పార్టీ కూడా వారిలో కొందరిని తొలగించి కొత్త వారిని నియమాలను చేపట్టింది, అయితే బుధవారం ఈచేర్పులు , తొలగింపులపై సభ్యుల మధ్య మాటల యుధం చోటుచేసుకుంది. ప్రస్తుతం పనిచేస్తున్న వారిని ఏ బేసిన్ ప్రకారం తొలగించారని వైకాపా నాయకులు సభలో ప్రశ్నించారు .దాంతో అధికారపక్షం కౌన్సిలర్ లు అప్పుడు మీరు చేసిన పని నే మేము చేశామని ,మీ ప్రభుత్వ హయాంలో మీరు కార్మికుల తొలగించ లేదాయని తెలిపారు .

## దీపావళి సంతోషంగా జరుపుకోవాలి

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**



ప్రకాశం జిల్లా ప్రజలందరు దీపావళి పండుగ సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై కాంతి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి. ప్రజలు రాష్ట్రంలో వైసీపీ చీకటి పాలన తరిమేసి ప్రజా పాలనకు నాంది పలికారని. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఈ దీపావళికి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు అందజేసి మహిళలు ముఖాల్లో చిరునవ్వులు నింపుతున్నామన్నారు.ఈ దీపావళి నాడు మీరు వెలిగించే దీపాల వెలుగు మీకు విజయాన్ని,శాంతిని, సంతోషాన్ని అందించాలని మీ జీవితానికి మార్గ నిర్దేశం చేయాలని కోరుకుంటూ,ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో వెలుగులు విరజమ్మాలని కోరుకుంటూ జిల్లా ప్రజలందరికీ మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మామ అత్తల పై అల్లుడు కత్తితో దాడి



**పెద్దదోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 30**

మండల పరిధిలోని చింతల గిరిజన గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఘర్షణ.తన భార్యను కాపురానికి పంపలేదని నెపంతో మామ భూమిని నాగన్న అత్త వెంకటమ్మ పై అల్లుడు కుడుముల హనుమయ్య కత్తితో దాడి చేయటంతో తీవ్ర గాయాలయ్యాయి, గాయపడిన ఇరువురికి పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యులు చికిత్స అందిస్తున్నారు తీవ్ర గాయాలు కావడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు వివరాలు తెలుసుకున్న. ఎస్ఐ వి మహేష్ కేసు నమోద చేసి దర్యాప్తు చేపట్టారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**

భారతీయ పండుగలన్నిటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరు జరుపుకొనే పండుగ దీపావళి. చీకట్లను పారద్రోలి వెలుగును తెచ్చేదానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి ,భారతీయ సంస్కృతికి ప్రతీకయే దీపావళి పండుగ యని గిద్దలూరు ఎమ్మెల్యే అశోకరెడ్డి పేర్కొన్నారు బ్రహ్మ దేవుని వరంతో దేవతలను భూలోకాన్ని భాదిస్తున్న నరకాసురుని ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్ధి నాడు శ్రీకృష్ణభగవానుడు సత్యభామ సమేతుడై వధించి సాదించిన విజయానికి గుర్తుగా ఆ మరుసటి రోజు అమావాస్య నాడు దీపావళి పండుగను ప్రజలు ఆనందంతో జరుపుకొంటారు. ప్రతి ఇంటా వెలుగులతో శ్రీలక్ష్మీదేవి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి, బాణ సంచా ప్రమాదం కనుక సాంప్రదాయ బద్ధమైన వస్తువులతోనే ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ గిద్దలూరు నియోజకవర్గంలో ప్రజలకు దీపావళి పండుగ ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# రైతులకు భీమా పంటల భీమా పధకం

**దొనకొండ అక్టోబర్ 30 పెన్ పవర్**

మండలంలో ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం లో నిర్నిత ప్రీమియం చెల్లించి సభ్యులు గా చేరాలని మండల వ్యవసాయధికారి ఎన్ లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ రోజు వద్దిపాడు, సంగాపురం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో రైతులకు పంటల భీమా పథకం గురించి వివరించారు. అననుకూల వాతావరణ పరిస్థి తులలో రైతులు సాగు చేసిన పంట నష్టపోతే భీమా వర్తిస్తుందని, కనుక ప్రభుత్వం నిర్ణయించిన నామ మాత్రపు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు.పప్పు శనగ, మినుములు, జొన్న, ఎర్ర మిరప, మొక్క జొన్న పంటలకు భీమా కోసం డిశంబర్ 15చివరి తేదీ, వరి పంటకి డిసెంబర్ 31వరకు చెల్లించవచన్నారు.పప్పు శనగ పంట గ్రామం యూనిట్ గా, వరి, జొన్న, ఎండు మిరప, మినుము పంటలని మండలం యూనిట్ గా, మొక్క జొన్న పంట ని జిల్లా యూనిట్ గా ప్రతిపాదించారాన్నారు.రైతులు రబీ పంట కాలం లో సాగు చేసిన పంటలకు మాత్రమే ప్రీమియం చెల్లించాలని కోరారు. ప్రీమియం చెల్లించిన పంటలను ఖచ్చితంగా గా ఈ



పంట లో నమోదు చేయించాకోవాలని కోరారు. పంట సాగు చేయకుండా ప్రీమియం చెల్లెస్తే భీమా పధకం వర్తిందని తెలిపారు. భీమా ప్రీమియం చెల్లించిన పంటల వివరాల్ని రబీ సీజన్ చివర్లో ఈ పంట నమోదుతో సరిపోల్చుతారన్నారు. బ్యాంకు లో లోన్ తీసుకున్న రైతుల అంగీకారం తో ప్రీమియం మినహాయిస్తారన్నారు. లోన్ తీస్కోకుండా సాగు చేసిన రైతులు మీ సేవా కేంద్రం లో ప్రీమియం చెల్లించాలని లేదా ఏ పంట సాగు చేస్తారో ఆ పంట కి నిర్ణయించిన ప్రీమియం ని సంబంధిత కంపెనీ పేరున డి డి తీసి రైతు సేవా కేంద్రం లో అందజేయాలనీ కోరారు. పశువులకి,



గొర్రెలు, మేకలకి గాలికుంటు వ్యాధి రాకుండా వాక్సిన్స్ వేస్తున్నట్టు పశు వైద్య సహాయకులు తెలిపారు.

అనంతరం రైతులకి గత ఖరీఫ్ పంట కాలంలో ఏ పంట నమోదు చేయించుకున్న రైతులకి ఈ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలని అందజేశారు. అలాగే ఈ పంట లో నమోదయిన పంట ల వివరాలతో రైతుల మొబైల్ ఫోన్లకి మెసేజ్ కూడా ప్రభుత్వం నుండి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇరు గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ పాల్గొన్నారు.

## దేవవరపు హనుమంతరావు

# అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర





**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30**

తెలుగుదేశం పార్టీ సీనియర్ తెలుగుదేశం నాయకులు నుచ్చుపోద మాజీ సర్పంచ్ దేవరపు హనుమంతరావు అంతిమయాత్రలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ నుచ్చుపోద గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త దేవరపు హనుమంతరావు మరణం తెలుగుదేశం పార్టీకి అలాగే నుచ్చుపొద గ్రామానికి తీరని లోటు వారు గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి వారి మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది వారి ఆత్మ కు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు పూవ్వాడి వెంకటేశ్వర్లు, అమీర్జాన్, ఇర్రి కోటిరెడ్డి దేవరపు మాల్యాద్రి,త్రి వీధి జనార్ధన్, షేక్ శంషుర్, ఖజా రహమతుల్లా , టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో బాణసంచా దుకాణాలను పరిశీలించిన ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

పొదిలిలో దీపావళి సందర్భంగా ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలను కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు స్థానిక విశ్వనాధపురం లోని ఖాళీ ప్రదేశంలో బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు ఆయా దుకాణాలను పరిశీలించిన ఆర్డిఓ కేశ వర్ధన్ రెడ్డి దుకాణాల నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందించారు బాణాసంచా విక్రయాలు అప్రమత్తంగా నిర్వహించాలని ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా బాణసంచావిక్రయాలు జరగాలని ఆయన కోరారు ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి వెంట వదిలి మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## సమన్వయకమిటీ సమావేశంలో

# గిద్దలూరు సమస్యలను ఏకరువు పెట్టిన ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 30**



ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జ్ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అధ్యక్షతన ఒంగోలులో బుధవారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు .ప్రధానంగా గిద్దలూరు లో నూతనంగా ప్రారంభిచిన వైద్య శాల దుస్థితిని వివరించారు ఈ వైద్యశాల ఏ పాటి వర్షంకురిసినా కారుతుందని ,వైద్య శాల నిర్మాణం అంతా నాసిరకంగా జరిగిందని ,100 పడకల వైద్య శాలను గతంలో మన ప్రభుత్వం మంజూరు చేయగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ కేవలం 40 పడకల భవనం మాటమే నిర్మాణం చేశాడని , అయిన వైద్యాధికారులు అసంపూర్తిగా నిర్మాణం చేసిన భవనాన్ని హ్యాండోవర్ చేసుకున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు .గత వైకాపా ప్రభుత్వ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి కి ఆమడదూరంలో ఉందని గిద్దలూరు పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని చీల్చడం, వెలుగులు నింపడం దీపావళి సారాంశమని, రాక్షసుడైన నరకాసురుని వధించి, వెలుగు రేఖలతో అంబరాన్ని తాకేలా ప్రజలు సంబరాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రమిదలతో పెట్టే దీపాల వెలుగులో ఇంటిల్లపాది సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట లక్ష్మీదేవి పూజతో లక్ష్మీదేవి కరుణ కటాక్షములు సిద్ధిస్తాయని దారపనేని ఆకాంక్షించారు.

## యువత ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి

## -మనిషికి - గొట్టిపాటి హర్షవర్ధన్



**పెన్ పవర్, అక్టోబర్ 30,అద్దంకి**

ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విధ్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్వర్ధన్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత భారీగా తరలి వచ్చారు. 2390 మంది హాజరుకాగా 825మందికి పైగా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాన్ని అందిపుచుకున్నారు . ఉద్యోగ అవకాశాలకు ఎంపికైన వారికి మంత్రి తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అద్దంకి పట్టణంలోని స్థానిక కామేపల్లి కళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మంగళవారం అసిస్ట్, నిపుణ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా ను నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు అద్దంకి నియోజకవర్గం నలుమూలల నుండి నిరుద్యోగ యువతీ,యువకుల నుండి అనూహ్య స్పందన వచ్చింది.ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 36 కంపెనీలు పాల్గొన్నాయి. వీటిలో సాఫ్ట్ వేర్ దిగ్గజ కంపెనీలైన జెన్ ప్యాక్ట్, అక్సెంచర్ పాల్గొనటం విశేషం. జాబ్ మేళాకు 2390 మంది అభ్యర్థులు హాజరు కాగా, 525మంది జాబ్ మేళాలో పలు ఉద్యోగాలకు ఎంపికైనారు. ఉద్యోగాలలో ఎంపికైన వారికి గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు . మరో 300 మందిని రెండవ సారి ఇంటర్వ్యూ కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళాతున్నామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని, అది కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని ఆయన గుర్తుచేశారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమందికి ఉద్యోగ అవకాశాలు రాకపోయినా నిరుత్సాహపడకుండా తిరిగి ప్రయత్నించాలని హర్షవర్ధన్ సూచించారు. జీవితంలో మనిషికి విజయం అనేది కేవలం కామా మాత్రమేనని, పులుస్టాప్ అనేది లేనేలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు,అసిస్ట్ సంస్థ ప్రతినిధులు జాష్టి కృష్ణ హరీష్, విష్ణుప్రియ, హెచ్ఆర్సి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నలంద విద్యాసంస్థలలో ఘనంగా దీపావళి వేడుకలు



**కావలి :పెన్ పవర్ అక్టోబర్ 30**

కావలి పట్టణంలోని గాయత్రి నగర్ లోని సిబియస్ ఈలో అలానే వెంగళ్ రావు నగర్లో ఉన్నటువంటి నలంద ఈటెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అల్లరించారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల అధినేత ఎం.డి మజహర్ మాట్లాడుతూ దీపావళి పండుగ పాపం పై పుణ్యం ,అజ్ఞానంపై ,జ్ఞానం విజయ సాధనకు సర్వమత సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. అలానే ఉపాధ్యాయులు దీపావళి పండుగ విశిష్టత గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఫరిదా బేగం మాట్లాడుతూ దుష్ట సంహారం కొరకు నరకాసురుడిని సత్యభామ శ్రీకృష్ణుడి సహాయంతో నరకాసురుడిని వదించినదని అన్నారు. అజ్ఞానం అనే చీకటిని ప్రాలద్రోలి విజయాన్ని జయించిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వసీం, ఫహీంలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమాలు

## ఎంఏఓ: బి.రవి కుమార్

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 30:**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ విస్తరణకు పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించి రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి బి.రవి కుమార్ అన్నారు. బుధవారం పరకొండపాడు రైతు సేవా కేంద్రాల పరిదిలోని కొండారెడ్డిపాలెం మరియు పరకొండపాడు అగ్రహారం గ్రామాలలో ఎం.ఏ.ఓ రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శనగ పంట యాజమాన్య ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ ఆఖరి దుక్కిలో 2 టన్నుల పశువుల ఎరువు, 18 కేజీల యూరియా, 125 కేజీల ఎస్.ఎస్.పీ, 14 కేజీల ఎం.ఓ.పీ వాడాలన్నారు. లేదా 50 కేజీల డీఏపీ మరియు 14 ఎంఓపీ వాడాలని తెలిపారు. విత్తటానికి ముందు విత్తనాన్ని తీరం/క్యాప్టాన్ మందును 3 గ్రాములు కిలో విత్తనానికి చొప్పున వాడి విత్తిన శుద్ధి చేసుకొని 30 10 సె.మీ దూరంలో విత్తుకోవాలన్నారు. విత్తిన 36 గంటలలోపు 1 లీటరు పెండిమితాలిన్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి వాడాలి. పంట బెట్ట పరిస్తితుల్లో ఉన్నప్పుడు 20 గ్రాముల యూరియా 1 లీటరు నీరూ చొప్పున కలుపుకొని పిచికారీ చేసుకోవాలన్నారు. పంట తొలిదశలో రబ్బరు పురుగు ఆశిస్తుంది దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 ఎం.ఎల్ లేదా నోవాల్యురాన్ 1 ఎం.ఎల్ లీటరు నీటికి కలిపి వాడాలి. పూత కాయ దశలో శనగపచ్చ పురుగు నివారణకు మొగ్గదశలో వేప నూనెను 5 ఎం.ఎల్ లీటరు నీటికి కలిపి వాడాలని, పురుగు ఉధృతి ఉన్నప్పుడు స్పైనోసాడ్ 0.35 ఎం.ఎల్ లీటరు నీటికి కలిపి వాడి నివారించుకోవచ్చునని రైతులకు ఏవో రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఏ.ఎం.సీ నుండి శ్రీనివాసులు, గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్.అనీల్ వర్మ మరియు రైతులు పాల్గొన్నారు.





## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన యాదాల సాయి కిరణ్

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30**



మండల ప్రజలందరికీ యాదల సాయి కిరణ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని యాదల సాయి కిరణ్ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని యాదల సాయి కిరణ్ ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని యాదాల సాయి పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని యాదాల సాయికిరణ్ ఆకాంక్షించారు.

## చింతల బోడె నాయక్ తాండ గ్రామాలలోపొలం పిలుస్తుందో





**పెద్ద దోర్నాల పెన్ పవర్ అక్టోబర్ 30**

మండలం లోని చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, కౌలు రైతు కార్డ్స్, పిఎంకె ఐ ఎస్ ఏ ఎం, ఏపీ ఎం ఎల్ పి, పథకాల గురించి రైతులకు తెలియజేసారు. అలాగే మిరప, ప్రత్తి పంటలను సందర్శించి సస్య రక్షణ చెర్యలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విఏ ఏ పరిపూర్ణ, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది రాజేయ్య, హనుమంతు, కాసేయ్య, హనీమి బాయి, రైతులు పాల్గొన్నారు.

## మేడిపిలో దీపావళి మందులు స్వాధీనం

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 30**

త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో అక్రమంగా టపాసులు నిల్వ చేసి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో దుకాణంపై దాడి చేశారు. దుకాణంలో అక్రమంగా 5 వేలు విలువ గల చేసే కేకర్స్, టపాసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని సీజ్ చేసి దుకాణదాడిని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సై శివ బసవరాజు మండలంలో ఎవరైనా అక్రమంగా దీపావళి మందులు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నైపుణ్య గణన సర్వేపై శిక్షణ





**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న నైపుణ్య గణన సర్వే ( స్కిల్ సెన్సస్ సర్వే)జ యాప్,వెబ్ సైట్ కు సంబంధించి సర్వే ఏవిధంగా నిర్వహించాలో తెలియజేసే శిక్షణ కార్యక్రమం బుధవారం ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ పి.జి.ఆర్.ఎస్ మీకోసం సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ స్కిల్స్ సెన్సేస్ యాప్ శిక్షణ కార్యక్రమము డీఈవో భరద్వాజ డి ఎస్ డి ఓ ఏపీ ఎస్ఎస్ డి సి జె రవితేజ యాదవ్,అధ్యక్షతన నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులకు జిల్లాలో గల ప్రతి ఒక్క మండలం నుంచి ఇద్దరూ జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులకుట్రైనింగ్ఇచ్చారు.ఈ ఇద్దరు ట్రైనింగ్ ఇవ్వబడిన అధికారులు మాస్టర్ ట్రైనర్లుగా ఆయా మండలాల్లో ఉన్నటువంటి సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తారని తెలుపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి పాల్గొని యువతీ యువకులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. యువత యొక్క ప్రగతి,ఉపాధి అవకాశాల కోసం ఈ స్కిల్ సెన్సస్ కీలకమైనదని పేర్కొన్నారు డిపిఓ .జి.వెంకట నాయుడు,మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత కూడా మంచి అవకాశాలను పొందవచ్చని అన్నారు. డి ఎల్ డి వో ఉషారాణి మాట్లాడుతూ డిఎల్డిఓ -జిఎస్డబ్ల్యుఎస్ గారు గ్రామీణాభివృద్ధి,నైపుణ్యాల కలయికతో గ్రామీణ యువతకు సుస్థిర ఉపాధి సృష్టించవచ్చని అభిప్రాయపడ్డారు.అనిమల్ హస్బెండరీ డిప్యూటీ డైరెక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ ఈ సెన్సస్ ద్వారా యువతకు అందుబాటులో ఉన్న నైపుణ్యాలను గుర్తించేందుకు సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ.కే.అరుణ్ శంకర్, మాస్టర్ ట్రైనర్, స్కిల్ సెన్సెస్ సర్వే యాప్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది మరియు జిల్లా వ్యాప్తంగా విచ్చేసినటువంటి సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

# గ్యాస్ బుకింగ్ ఏజెన్సీలు ప్రజలకు ఇబ్బంది కలిగించరాదు






**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దీపం-2 పథకం కింద అర్హులైన పేద కుటుంబాల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందచేయుటకు ఈనెల 31వ తేదీ నుండి శ్రీకారం చుట్టనుందన్నారు.జిల్లాలో మొత్తం 49 గ్యాస్ ఏజెన్సీ లు ఉండగా, 6,82,437 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు.ఈ పథకం కింద ఎల్పిజి కనెక్షన్, ఆధార్ నంబరు,బియ్యపు కార్డు,ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా నంబరు కలిగి ఉన్నవారు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పొందుటకు అర్హులని,అన్నారు.ఈ పథకము దీపావళి పండుగ పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ నుండి ప్రారంభమవుతుందన్నారు.ఈ పథకం కింద ప్రయోజనం పొందగోరు లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా మొదట చెల్లించవలసి ఉంటుందని,ఆ తరువాత అర్హులైన లబ్ధిదారులకు వారు గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన పైకం మొత్తము తిరిగి 2 రోజులలో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డిబిటి పద్ధతిలో జమ చేయబడుతుందన్నారు. ఈ పథకం కింద మొదటి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ నుండి వచ్చే 2025 సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు వారి గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకునే సదుపాయం ఉందన్నారు.ఆ విధంగా వారికి గ్యాస్ బుకింగ్ చేసుకోవడానికి 5 నెలలపాటు సమయం ఉంటుందన్నారు. మొదటి ఉచిత సిలిండర్ను బుకింగ్ చేసిన 24 నుండి 48 గంటల్లో లబ్ధిదారులకు సరఫరా చేయవలసి ఉంటుందన్నారు.గ్యాస్ ఏజెన్సీ ల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించాలని,5 నెలల సమయం ఉంటుందని వివరించాలన్నారు.ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరిచి పంపాలన్నారు.ఈ పథకంపై ఏమైనా అభ్యంతరాలు గాని,సూచనలు గాని, సమస్యలు గానీ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు.పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూర్చే ఉద్దేశంతో చేపట్టిన ఈ పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న లబ్దిదారుల్లో ఇంకా ఈకేవైసి చేసుకోని వారుంటే వెంటనే ఈకేవైసి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ,ఐ ఓ సి ఎల్ నోడల్ అధికారి భాస్కర్ రావు, ఐఓసీ,హెచ్పీసీఎల్, బీపీసీఎల్ గ్యాస్ ఏజెన్సీ వారు పాల్గొన్నారు.

## జనసైనికుడి పుత్రోత్సాహానికి హాజరై ఆశీర్వదించిన ఆకుల గజేంద్ర



**పలమనేరు అక్టోబరు 30,(పెన్ పవర్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సేవాగుణం , మనస్తత్వం గురించి ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగువారికి తెలుసు అదే క్రమంలో ఆయన స్థాపించిన జనసేన పార్టీలో ఉన్న ప్రతి సైనికుడు సేవకుడిగా మారి నడుస్తున్నారు. అందరూ ఒకే కుటుంబంలా ఉంటూ ముందుకెళ్తున్న తరుణంలో పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం చల్లావారిపల్లి గ్రామంలో ఉన్న జనసైనికుడు నాగరాజుకు కొడుకు పుట్టిన సందర్భంగా పలమనేరు జనసేన కుటుంబం అందరూ కలిసి పలమనేరు జనసేన కుటుంబ పెద్దగా పిలుచు కుంటున్న డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ మేరకు హాజరైన ఆకుల గజేంద్రప్రసాద్ ఎంతో ప్రేమతో బిడ్డను చేతిలోకి తీసుకొని తన కుటుంబంలో శుభకార్యం జరిగిందని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి రావడం జరిగింది.ఆకుల గజేంద్రప్రసాద్ ఇంటికి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గ జనసేన పార్టీనాయకులు పూల చైతన్య,నాగరాజు, రమేష్,వేణు,బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు -ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**పెన్ పవర్ స్టార్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 30**

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు మీడియా మిత్రులకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## పొదిలిలో గ్యాస్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ కృష్ణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 30**

పొదిలిలో బుధవారం నాడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా కరుణ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో గ్యాస్ సిలిండర్లా పంపిణీ విధానాన్ని తహసిల్దార్ కృష్ణారెడ్డి నిర్వాహకులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సిలిండర్ల లబ్ధిదారుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు కూడా ఉన్నారు.

## పొలం పిలుస్తోంది రైతులకు అవగాహన ఏవో షేక్ .మొహమ్మద్





**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 30**

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ తెలిపారు. బుధవారం అర్ధవీడు మండలంలోని పెద్ద కందుకూరు అయ్యవారిపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ రైతులకు బీమా వివరాలను వివరించడం జరిగింది. రైతులు వ్యవసాయ సిబ్బందిపాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సన్మానిస్తున్న బిజెపి నాయకులు

**ఒంగోలు, పెన్ పవర్ అక్టోబర్ 30**

ఒంగోలు లో ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ లో జిల్లా సమన్వయ కమిటీసభకి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి గా తొలిసారి ఒంగోలు కి వచ్చిన ఆనం నారాయణరెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరావు మరియు దోర్నాల బీజేపీ మండల అధ్యక్షులు గండి వీరా రెడ్డి బుధవారం కలవటం జరిగింది, ఈ సందర్భంగా యర్రగొండపాలెం బీజేపీ ఇంచార్జ్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ద్వారా మంచి చేయాలనీ ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రజలకు చేరాలని వారు కోరారు.



# ఎలక్ట్రీషియన్ దానియేలు కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు ధర్నా

## దానియేలు కుటుంబ సభ్యులను పరామర్శించిన అధికారులు

## అధైర్య పడవద్దు, అండగా ఉంటామని, భరోసా ఇచ్చిన అధికారులు

**వేటపాలెం, అక్టోబర్ 30, పెన్ పవర్**

కరెంటు ప్రమాదంలో చనిపోయిన దానియేలుకు టుంబాన్ని, ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, చల్లారెడ్డి పాలెం సచివాలయం-2 వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వసంతరా వు మాట్లాడుతూ, చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని,సచివాలయంలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న సారికొక్కు దానియేలు, ప్రమా దవశాత్తూ, కరెంట్ షాక్ తగిలి స్తంభంమీద చనిపోవడంబాధా కరమైన విషయమన్నారు.గత 15 సంవత్సరాలుగా చల్లారెడ్డి పాలెం పంచాయితీలో ఎలక్ట్రి షియన్ గా పనిచేస్తున్నాడని, పంచాయతీ పరిధిలో కరెంటు లైట్లు మారుస్తుండగా, అకస్మా త్తుగా విద్యుత్ పాస్ కావడం తో, క్షణాల్లోనే ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని, దానియే లుకు చిన్న వయసు భార్యా, పసి బిడ్డలు ఉన్నారన్నారు. కుటుంబానికి 20 లక్షల రూపా యలు నష్టపరిహారం, దానియే లు భార్యకి ఉద్యోగం ఇవ్వాల ని కోరుతూ, సచివాలయ సెక్ర టరీ వినయ్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బ్రహ్మయ్య, కృపమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.




**ఎంపీడీవో పరామర్శ**

విద్యుత్ ఘాతంతో మృతి చెందిన దానియేలు కుటుంబ సభ్యులను, ఎంపీడీవో రాజేష్ బాబు పరామర్శించారు. ప్రభు త్వపరంగా కుటుంబాన్ని ఆదు కునేందుకు, అన్ని విధాల చర్య లు చేపడతామని, మృతుని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.



**ఏడీఈ శ్రీనివాసరావు పరామర్శ**

మృతుని కుటుంబ సభ్యులను ఏ డి ఈ శ్రీనివాసరావు పరామర్శించారు. ఉన్నతాధికారులకు నివేదించి,నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తానన్నారు. సుమారు 5 లక్షల రూపాయ లు అందవచ్చని, ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

## ప్రతి ఇంటా దీపాలువెలగాలి

ప్రమాదానికి దూరంగా దీపావళి జరుపుకోవాలి...

గీతం విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మణ రావు...





**సింగరాయకొండ, పెన్ పవర్ అక్టోబర్ 30**

దీపావళి పండుగ సందర్భంగా పిల్లలు తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని గీతం విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మణ రావు పిలుపు ని ఇచ్చారు. దీపావళి పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థులకు ఆయన హితవు చెప్పారు. దీపావళి ఇంటిలో వెలుగులు నింపేదిగా ఉండాలి అత్యుత్సాహం తో విషాదాలు నింపే విధంగా ఉండ కూడదు అని ఆయన అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఉందని అది అధర్మం పై న్యాయందే విజయం అని అర్థం చేసుకోవాలన్నారు. బుధవారం దీపావళి పండుగ సందర్భంగా గీతం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన యరవ శ్రీనివాసులు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30**



భారతీయ పండుగలన్నిటిలో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి అందరు జరుపుకొనే పండుగ దీపావళి. చీకట్లను పారద్రోలి వెలుగును తెచ్చేదానికి, చెడుపై మంచి సాధించిన విజయానికి, భారతీయ సంస్కృతికి ప్రతీకయే దీపావళి పండుగ యరవ శ్రీనివాసులు పేర్కొన్నారు బ్రహ్మ దేవుని వరంతో దేవతలను భూలోకాన్ని భాదిస్తున్న నరకాసురుని ఆశ్వీయుజ కృష్ణపక్ష చతుర్ధి నాడు శ్రీకృష్ణభగవానుడు సత్యభామ సమేతుడై వధించి సాదించిన విజయానికి గుర్తుగా ఆ మరుసటి రోజు అమావాస్య నాడు దీపావళి పండుగను ప్రజలు ఆనందంతో జరుపుకొంటారు. ప్రతి ఇంటా వెలుగులతో శ్రీలక్ష్మీదేవి అమ్మ వారిని భక్తిశ్రద్ధలతో పూజించి, బాణ సంచా ప్రమాదం కనుక సాంప్రదాయ బద్ధమైన వస్తువులతోనే ఈ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ మండల ప్రజలకు దీపావళి పండుగ ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి రవికుమార్



**పెన్ పవర్, అక్టోబర్ 30, అద్దంకి**

రాష్ట్ర ప్రజలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని అన్నారు. ప్రజలందరికీ సంపద, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అజ్ఞానం, అవినీతి, అరాచకం, అహంకారం అనే చీకట్లని చీల్చే వెలుగుల పండుగ దీపావళి అని ఆయన పేర్కొన్నారు.సమాజంలో చెడు ఏ రూపంలో ఉన్న దానిపై విజయం సాధించడమే అసలైన దీపాల పండుగన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీలు అమలులో భాగంగా ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు నేటి నుండి ఉచిత సిలిండర్ల పథకం దీపం 2.0 పథకంతో దీపావళి పండుగను మరింత కాంతివంతం కానుందని, ప్రజలు సురక్షితంగా, సంతోషంగా పండుగ జరుపుకోవాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో కొబ్బరి వనం

**పెన్ పవర్, అక్టోబర్ 30, అద్దంకి**

నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సంతమాగులూరు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కొబ్బరి వనంగా మారింది. కార్యాలయ విశాలమైన ఆవరణ లో ఎండిఓ జి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో 150 కొబ్బరి మొక్కలను బుధవారం నాటించారు. దీంతో ఆవరణలోని కొంత భాగం కొబ్బరి వనంగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో ఎండిఓ జ్యోతిర్మయి, ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు, స్థానిక నాయకులు అట్లా పెద్ద శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు మంద గోవిందరాజు, షేక్ వలీ ఖాన్, గుండా బత్తిని శౌరయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## చీరాల పేరును మరోసారి దేశవ్యాప్తంగా మార్మోగించిన చీరాల చిరుత నోమెర్




**చీరాల, అక్టోబర్ 30, పెన్ పవర్**

తమిళనాడులోని చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సి టీలో, ఈనెల 26 నుండి 29 వ తేది వరకు, జరిగిన ఇంటర్ యూనివర్సిటీ, బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో, చీరాల చిరుత షేక్ నోమెర్, విశేష ప్రతిభ కనబరిచి, చీరాల ఖ్యాతిని మరోసారి దేశవ్యాప్తం గా మార్మోగించారు. సౌత్ జోన్ రాష్ట్రాలలో ఉన్న,136 యూని వర్సిటీలు, ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్నాయి. ఈ పోటీలలో మన రాష్ట్రానికి చెందిన ఎస్. ఆర్.ఎం. యూనివర్సిటీ, అమరావతి, 3 -2 తేడాతో, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ చెన్నై పై గెలిచి, సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చాంపి యన్షిప్ సాధించారు. ఈ పోటీ లలో చీరాల కు చెందిన షేక్ నోమేర్, ఎస్.ఆర్.ఎం. యూని వర్సిటీ తరుపున ప్రాతినిధ్యం వహించి, విజయానికి దోహద పడ్డాడు. అంతేకాకుండా ఆల్ ఇండియా యూనివర్సిటీ చాం పియన్ షిప్ కి అరతసాధించా రు. విజయం సాధించిన షేక్ నుమైర్ కు తోటి క్రీడాకారులు, అభిమానులు అభినందనలు తెలియజేశారు. చీరాల మున్సి పల్ కో-ఆప్షన్ సభ్యులు,ప్రము ఖ క్రీడాకారుడు షేక్ హుమ యూన్ కబీర్ కుమారుడే ఈ బ్యాడ్మింటన్లో చీరాల చిరుత గా పేరుపొందిన నోమెర్. దీంతో నోమెర్ విజయం పట్ల, ఆయన తండ్రి కబీర్ ను, చీరాల లోని ఆయా రంగాల ప్రముఖులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మేడిపిలో దీపావళి మందులు స్వాధీనం

### ఎస్సై శివ బసవరాజు

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 30**

త్రిపురాంతకం మండలం మేడిపి గ్రామంలో అక్రమంగా టపాసులు నిల్వ చేసి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో దుకాణంపై దాడి చేశారు. దుకాణంలో అక్రమంగా 5 వేలు విలువ గల చేసే కేకర్స్, టపాసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని సీజ్ చేసి దుకాణదాడిని పై కేసు నమోదు చేశారు. ఎవరైనా మండలంలో అక్రమంగా దీపావళి మందులు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోటరీ యువజన వారోత్సవాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలకు విశేష స్పందన






**చీరాల, అక్టోబర్ 30,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల, ఇన్నర్ వీల్ క్లబ్ ల సంయు క్త ఆధ్వర్యంలో, రోటరీ సామా జిక భవనం నందు, యువజన వారోత్సవాలలోభాగంగా, నిర్వ హించిన వక్తృత్వ పోటీలకు, విద్యార్థుల నుండి విశేష స్పం దన లభించింది. యువజన వారోత్సవాలలో భాగంగా, నా లుగవరోజు, అంతరిక్ష సాంకేతి కతలో, భారతదేశ ప్రగతి, ఉప యోగాలు, రోటరీ చతుసూత్రా లు, వాటి ఉపయోగాలు, హరి త రాజధాని అమరావతి అంటే అర్థం, ఉపయోగాలు అనే అంశం మీద వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీ లలో,వివిధపాఠశాలల నుండి, 40మంది బాలబాలికలు పాల్గొ న్నారు. న్యాయ నిర్ణేతలుగా, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధా కృష్ణ, తాటికొండ మల్లిఖార్జున రావులు వ్యవహరించారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం లో చందలూరి బాల వెంకటేశ్వ రరావు, వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, దోగు పర్తి వెంకట సురేష్, బి.హేమం త్ కుమార్,డా.ఐ.బాబూరావు, సూరె వెంకటస్వామి, మామి డాల శ్రీనివాసరావు, జి.వై.ప్ర సాద్, టి.లక్ష్మీ ప్రతాప్, బి.ఎన్. శంకరరెడ్డి, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## దొనకొండ కురిచేడు ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం







**దొనకొండ అక్టోబర్ 30 పెన్ పవర్**

మండల కేంద్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని దొనకొండ సమావేశ పాలనందు అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీకే నిర్మలాదేవి మరియు సి ఎల్ ఆర్ సి కోర్స్ డైరెక్టర్ కే సామ్సన్, ఏపీవో దేవయ్య ఆధ్వర్యంలో కురిచేడు దొనకొండ మండలం వారికి ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది వారు చేసే పని తీరి విధి విధానాలు ప్రభుత్వం వారు నిర్దేశించిన నూతన పని విభాగాలపై అవగాహన కల్పిస్తూ పలు అంశములను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ డి ప్రాజెక్టు డైరెక్టర్ జీకే నిర్మలాదేవి పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రతి క్లస్టర్స్ లలో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన నూతన పని విభాగాన్ని వారికి వివరిస్తూ ఇటీవల కొంతమందిని ఫీల్డ్ అసిస్టెంట్లను నూతన వ్యక్తులను జాయిన్ కావడం వలన వారికి అవగాహన కల్పిస్తూ పలు అంశములను వివరించడమైనది. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీకే నిర్మలాదేవి మరియు సి ఎల్ ఆర్ సి కోర్స్ డైరెక్టర్ కే సామ్సన్, ఏపీవో దేవయ్య టెక్నికల్ అసిస్టెంట్ ఫయాజ్ కురిచేడు దొనకొండ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు టి ఏ లు సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**



జిల్లా ప్రజలకు పోలీస్ సిబ్బందికి దీపావళి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శుభాకాంక్షలు తెలిపారు లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని చీకటిపై వెలుగు,చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం,దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే పండగ దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని, చీకట్లను చెరిపేసే దీపావళి అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని, ప్రజలందరి సకల శుభాలు,సిరి సంపదలు, సౌభాగ్యాలు,విజయాలు కలగాలని ఆకాక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సురక్షితంగా ఆనందంగా గడపాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.నాణ్యమైన, కాలుష్యరహిత టపాసులు కాల్చాలి.పిల్లలు టాపాసులు కాల్చేటప్పుడు తప్పకుండా పెద్దల పర్యవేక్షణ ఉండాలి.మతాబులు కాల్చే సమయంలో కాటన్ దుస్తులు ధరించాలని,సిల్క్ వస్త్రాలు ధరించరాదన్నారు. పటాకులను కాల్చేటప్పుడు వాటిని ముఖం, చేతులకు దూరంగా ఉండాలి. బాణాసంచా కాల్చే ప్రదేశం చుట్టూ నీరు, ఇసుక ఇతర అగ్నిమాపక సామాగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.పాత లేదా దెబ్బతిన్న/సగం కాలిన టపాసులను మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయడం, ముట్టుకోవడం ప్రమాదకరమని ఎస్పీ తెలిపారు.గాజు సీసాలు, రేకు డబ్బాల్లో బాణసంచా కాల్చడం వంటివి చేయరాదు. హాస్పిటల్ వద్ద బాణాసంచా కాల్చరాదు, ప్రజలకు, రోడ్డు వెంబడి వెళ్లే వాహనాలకు ఇబ్బందులు కలగకుండా టపాసులు కాల్చుకోవాలి. పటాకులు కాల్చే ప్రదేశంలో ఇంధనం, వాయు గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలి.పటాకులు కాల్చిన తర్వాత వెంటనే నీటితో ఆర్పివేయాలి. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయ దుకాణాలు తప్పక లైసెన్సు కల్గి ఉండి ప్రభుత్వ నిబంధలనకు లోబడి బాణసంచా అమ్మాలని, షాపుల వద్ద అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, లైసెన్సులు లేకుండా ఎవరైనా టపాసులు తయారుచేసిన, నిల్వ చేసినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లకు తెలియ చెయ్యాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు,నిల్వల సమాచారాన్ని ఉంటే పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలియజేశారు.

## అర్హులైన వారికి ఉచిత గ్యాస్ పంపిణీ



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 30**

జిల్లాలో దీపం-2 పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ పేర్కొన్నారు.బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ ఒంగోలు నగరంలోని రాంనగర్ లో గల ద్వారకామయి గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి శ్రీమతి పద్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బొల్లా నరసింహారావు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 30:**

చీకట్లను పారద్రోలి మరిన్ని కాంతులు నింపాలి ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి అని బొల్లా నరసింహారావు తెలియజేశారు.సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని బొల్లా నరసింహారావు ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, అదికారులకు,ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారద్రోలి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలు పాటిస్తూ కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.



# సానిటరీ వర్కర్ యర్రంశెట్టి పై చర్యలు తీసుకోవాలి






● నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల డిమాండ్

**గొల్లప్రోలు అక్టోబర్ 30 పెన్ పవర్ :** పారిశుధ్య సిబ్బందిపై అజమాయిషీ చలాయిస్తూ సాధారణ వర్కర్ అయినా అధికారిలా చలామణి అవుతున్న యర్రంశెట్టి సత్యమోహన్ పై చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం బుధవారం చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి, గంటా అప్పలస్వామి, గుళ్ల సుబ్బారావులు మాట్లాడుతూ శానిటరీ మేస్త్రి గా చలామణి అవుతున్న యర్రంశెట్టి సత్య మోహన్ పట్టణ పరిధిలో కళ్యాణమండపంల వద్ద నగర పంచాయతీకి చలానా కట్టాలంటూ ఒక్కొక్క కళ్యాణమండపం నుండి 2000 నుండి 3000 రూపాయల వరకు వసూలు చేస్తూ యర్రంశెట్టి సత్యమోహన్ నగర పంచాయతీకి జమ చేయడం లేదన్నారు. పట్టణ పరిధిలో 7 సచివాలయాల సెక్రటరీలు ఉండగా సాధారణ వర్కర్ పారిశుధ్య సెక్రటరీ గా చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్లక్ష్యం చేస్తూ కళ్యాణ మండపముల వద్ద కే సిబ్బందిని ట్రాక్టర్ ను పంపిస్తున్నారని తెలిపారు. అలాగే పారిశుధ్య సిబ్బంది వద్ద నుండి ప్రతినెలా వేతనంల నుండి కమీషన్ కూడా వసూలు చేస్తున్నట్టు వివరించారు. విధుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యమోహన్ ను తొలగించాలని కమిషనర్ టి.రవికుమార్ ను సభ్యులు కోరారు. అంతకుముందు వరద సహాయక చర్యల నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు చేసినట్లు అజెండాలో పొందుపరచడంతో బిల్లులు చూపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో ఏ ఇ ప్రభాకర్ బిల్లులను సభ్యులకు చూపించారు. పట్టణంలో ఇటీవల ఏర్పాటుచేసిన వీధి దీపములకు సంబంధించిన బిల్లును సభ్యులు తిరస్కరించారు. వీధి దీపము టెండర్ల ద్వారానే ఏర్పాటు చేయాలని గతంలోనే తీర్మానించినట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ లు తెడ్లపు అలేఖ్య రాణి, గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మొగలి దొరబాబు, సింగం నాగేశ్వరరావు, గొల్లపల్లి అచ్చమాంబ, మైనం భవాని, కో ఆప్షన్ సభ్యుడు మొగలి జయ బాబు పలువురు ఆధికారులు తదితరులు పాల్గొన్నారు.అలాగే బదీలిపై నగరం పంచాయితి కి వచ్చిన అధికారులు సభ్యులకు పరిచయం చేసుకున్నారు.

## దుర్గాడ శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు





**గొల్లప్రోలు అక్టోబర్ 30 పెన్ పవర్ :** గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో బుధవారం ఆశ్వీయుజ బహుళ చతుర్దశి బుధవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు మహా గణపతి పూజ, మహన్యాస పారాయణ, 11 రుద్రాలతో, 21 రకాల ద్రవ్యాలతో.విశేష అభిషేకాలు నిర్వహించారు.. అనంతరం స్వామివారిని , వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి స్వామివారికి నీరాజన సప్త హారతులు సమర్పించారు.ఆలయ సేవా సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## అమలాపురం డిపో నుండి పంచారామ క్షేత్రాలు కి ప్రత్యేక బస్సులు.





**అమలాపురం టౌన్ పెన్ పవర్ అక్టోబర్ 30:**పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోసం ఎ.పి.యస్.ఆర్.టి.సి, అమలాపురం నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుచున్నవని, వీటిలో భాగంగా నవంబర్ నెలలో ప్రతీ ఆదివారం రాత్రి 7.00 గం.ల కు అనగా 3,10,17, మరియు 24 తేదీలలో పంచారమ క్షేత్రాలకు స్పెషల్ బస్సులు ఆపరేట్ చేయబడునని, వీటి టికెట్ ధరలు ఎక్స్ప్రెస్ నకు రు.950, అల్ట్రా డీలక్స్ నకు రు.1170, సూపర్ లగ్జరీ నకు రు.1220 గా వున్నవని బస్సుకు సరిపడా ప్రయాణికులు ఉన్నచో ఏ రోజైనా బస్సు ఆపరేట్ చేయబడునని, వీటికి అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఇంతే కాకుండా అయ్యప్ప స్వామి భక్తుల కొరకు శబరిమలై ప్రత్యేక బస్సులు నడుపడునని, మన్యసీమ మరియు తదితర టూరు ప్యాకేజీ బస్సులు నడుపబడునని, కాబట్టి ప్రయాణికులు ఈ సదావకాశం వినియోగించుకోవలసినదిగా అమలాపురం డిపో మేనేజర్ సిహెచ్ ఎస్ ఎన్.మూర్తి తెలియజేశారు..

# పట్టభద్రులారా...






● "పేరాబత్తుల"కు పట్టం కట్టండి...
● ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు పిలుపు...

**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్ 30:**ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా అత్యున్నత భావాలు కలిగిన పట్టభద్రులారా రానున్న పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో ఆలోచించి కూటమి బలపరుస్తున్న అభ్యర్థి "పేరాబత్తుల రాజశేఖర్" కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావులు సంయుక్తంగా తూర్పు పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో డిఎన్ఆర్ గ్రౌండ్స్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రి దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కేఎస్ జవహర్, అనపర్తి టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డు మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకు వెళ్ళగలిగి తది అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథం వైపు నడిపించగల సత్తా గలిగిన కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపి రాజశేఖర్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముందుగా అర్హులైన వారందరూ ఆయా మండల కేంద్రాల్లోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఓటును విధిగా నమోదు చేయించుకోవాలన్నారు. నవంబర్ 6 వరకు నమోదు ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తుందని ఉన్నత విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలన్న అన్ని రంగాలలోనూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా మేధావులు ఆలోచించి ఓటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం పోకడల వలన రాష్ట్రం ఓ 20 ఏళ్లు వెనకబడిపోయిందని దానిని ముందుండి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం నా అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని తనపై నమ్మకం ఉంచిన ప్రభుత్వానికి ఏ విధమైన అపఖ్యాతి లేకుండా తాను కూడా కూటమి ప్రభుత్వంలో ఒకటిగా పని చేసి ప్రజాసేవకుడిగా మిగిలిపోవాలనే ఆశయంతోనే పోటీకి నిలిచాను అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కర్రి శేషారత్నం, జుట్టుగా సూర్య కుమారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శిరసపల్లి నాగేశ్వరరావు, తమలం పూడి సుధాకర్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ రావాడ నాగు, దేశం పార్టీ నాయకుడు ఆళ్ళ గోవిందు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పుంగనూరు గిత్త ఎత్తు 16 అంగుళాలు



**కరప, పెన్ పవర్, అక్టోబర్ 30:**మండలం జెడ్. భావారం గ్రామంలో 16 అంగుళాల ఎత్తున్న పుంగనూరు జాతి గిత్త దూడ జన్మించడంతో అందరినీ అబ్బురపరచింది. పొట్టిదూడను గ్రామంలోని రైతులు వింతగా చూస్తున్నారు. పుంగనూరు ఆవుకు బుధవారం తెల్లవారుజామున పొట్టిగా ఉన్న గిత్త దూడకు జన్మనిచ్చిందని ఆగ్రామానికి చెందిన రైతు కంచెర్ల నాగేశ్వరరావు తెలిపారు. పుంగనూరు గిత్తదూడ 16 అంగుళాల ఎత్తు, 8 కిలోల బరువు ఉన్నట్టు తెలిపారు. ఇంత పొట్టిగా ఉండే దూడలను ఎప్పుడూ చూడలేదని గ్రామస్తులు అంటున్నారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

కరస్పాండెంట్ షాలిని రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ నందు బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంబించిన వి. షాలిని రెడ్డి మాట్లాడుతూ దీపావళి చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా చేసుకునే పండుగని ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగుల నింపాలని అన్నారు.దీపావళి పండుగ గురించి విద్యార్థులకు చక్కగా వివరించి చెప్పారు.ఈ కార్యక్రమం లో మర్రెడ్డి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపాలు వెలిగించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రకాశం సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30:**

ఒంగోలు పార్లమెంటరీ సమన్వయ కమిటీ సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఒంగోలు పట్టణం భాగ్యనగర్ లో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నేతలతో కలిసి సమావేశంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## శివరామయ్య మృతి పార్టీకి తీరంలోటు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 30**

గోగినేని శివరామయ్య మృతి పార్టీకి తీరనిలోటని, అకాల మరణం అత్యంత బాధాకరమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అనంతసాగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగినేని శివరామయ్య ఇటీవల మరణించారు. బుధవారం వారి స్వగ్రామంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై శివరామయ్య చిత్రపటానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శివరామయ్య కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

## కోట సత్తెమ్మను దర్శించుకున్న ఏలూరు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జీ దంపతులు



**నిడదవోలు, పెన్ పవర్, అక్టోబర్ 30 :**తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారిని ఏలూరు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) ఎస్ వాసుదేవ్ దంపతులు దర్శించుకున్నారు. సహాయ కమీషనర్ %డ% కార్యనిర్వాహణాధికారి వి.హరి సూర్య ప్రకాష్ మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ %డ% చైర్మన్ శ్రీ దేవులపల్లి రవి శంకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి గౌరవ సత్కారం నిర్వహించారు.